# ఆడుదాం ఆంధ్ర సంక్షిప్త సమాచారం

1. **ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియ**: వెబ్ సైట్ ద్వారా, వారి సొంత మొబైల్ ద్వారా మరియు 1902 కాల్ చేసి మరియు గ్రామ సచివాలయంలో పేరు నమోదు చేసుకున్న వారందరిని గ్రామ పంచాయతీ సెక్రటరీ టీమ్స్ గా ఏర్పాటుచేసి ఒక టీం వేరోక టీం తో ఆడుకునే విధముగా షెడ్యూల్ వేయడం జరిగింది.
2. గ్రామ స్థాయిలో ఒక టీం మరొక టీం తో మాత్రమే ఆడుతుంది. ఈ విధముగా ఆడిన టీమ్స్ లో మంచి ఆట కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ఒక టీం గా మండల స్థాయిలో ఆడే విధముగా ప్రమోట్ చేస్తారు.
3. గ్రామస్థాయిలో ఎంపికైన టీం కి ఆడుదాం ఆంధ్ర క్యాప్ & టీ-షర్ట్ (స్పోర్ట్స్ డ్రెస్) మరియు ఒక బేసిక్ స్పోర్ట్స్ కిట్ ను మెన్స్ టీం కు మరియు ఒక బేసిక్ స్పోర్ట్స్ కిట్ ను ఉమెన్స్ టీం కు బహూకరించడం జరుగుతుంది. ఈ స్పోర్ట్స్ కిట్స్ తో మండల స్థాయిలో నాకౌట్ పద్ధతిలో జరుగు పోటీలలో ఆడించడం జరుగుతుంది. (మిగిలిన మూడవ బేసిక్ స్పేర్ కిట్ ఆర్గనైజింగ్ కమిటీ వద్ద ఉంచబడుతుంది).
4. మండల స్థాయిలో 5 క్రీడాంశాలలో గెలుపొందిన టీమ్స్ కు ఒక ప్రొఫెషనల్ స్పోర్ట్స్ కిట్ ను మెన్స్ టీం కు మరియు ఒక ప్రొఫెషనల్ స్పోర్ట్స్ కిట్ ను ఉమెన్స్ టీం కు బహూకరించడం జరుగుతుంది. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన టీమ్స్ ను నియోజకవర్గ స్థాయిలో జరుగు పోటీలలో ఆడించడం జరుగుతుంది. (మిగిలిన మూడవ ప్రొఫెషనల్ స్పేర్ కిట్ ఆర్గనైజింగ్ కమిటీ వద్ద ఉంచబడుతుంది).
5. నియోజకవర్గ స్థాయిలో 5 క్రీడాంశాలలో గెలుపొంది ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానంలో నిలిచిన టీమ్స్ కు ట్రోఫీస్ తో పాటు మెడల్స్, సర్టిఫికేట్ లు మరియు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుంది. అలాగే నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన టీమ్స్ ను జిల్లా స్థాయిలో ఆడించటం జరుగుతుంది.
6. జిల్లా స్థాయిలో ఆడి గెలుపొంది ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానంలో నిలిచిన టీమ్స్ కు ట్రోఫీస్ తో పాటు మెడల్స్, సర్టిఫికేట్ లు మరియు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుంది. అలాగే జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన టీమ్స్ ను రాష్ట్ర స్థాయిలో ఆడించటం జరుగుతుంది.
7. రాష్ట్ర స్థాయిలో ఆడి గెలుపొంది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన టీమ్స్ కు ట్రోఫీస్ తో పాటు మెడల్స్, సర్టిఫికేట్ లు మరియు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుంది.

## నగదు పురస్కారాల యొక్క వివరాలు:

క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో గెలిచిన వారికి ఈ క్రింది విధంగా బహుమతులు అందజేస్తారు,

| | గ్రామ/వార్డు స్థాయి | మండల స్థాయి | నియోజకవర్గం స్థాయి | జిల్లా స్థాయి | రాష్ట్ర స్థాయి |
|---|---|---|---|---|---|
| ప్రధమ బహుమతి | - | - | 35,000/- | 60,000/- | 5,00,000/- |
| ద్వితియ బహుమతి | - | - | 15,000/- | 30,000/- | 3,00,000/- |
| తృతీయ బహుమతి | - | - | 5,000/- | 10,000/- | 2,00,000/- |

అలాగే బాడ్మింటన్ క్రీడలో గెలిచిన వారికి ఈ క్రింది విధంగా బహుమతులు అందజేస్తారు

| | గ్రామ/వార్డు స్థాయి | మండల స్థాయి | నియోజకవర్గం స్థాయి | జిల్లా స్థాయి | రాష్ట్ర స్థాయి |
|---|---|---|---|---|---|
| ప్రధమ బహుమతి | - | - | 20,000/- | 35,000/- | 2,00,000/- |
| ద్వితియ బహుమతి | - | - | 10,000/- | 20,000/- | 1,00,000/- |
| తృతీయ బహుమతి | - | - | 5,000/- | 10,000/- | 50,000/- |

## ప్రతిభగల క్రీడా కారులను గుర్తించడం (Talent Hunt)

గ్రామ/వార్డ్ సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర పోటీలలో ప్రతిభావంతులైన క్రీడాకారులను (పురుషులు మరియు స్త్రీలు) గుర్తించి వారి లక్ష్యాలను సాధించడానికి నైపుణ్యం కలిగిన కోచ్‌లతో మెరుగైన శిక్షణను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన అకాడమీలలో శిక్షణ ఇప్పించి తద్వారా గుర్తించబడిన క్రీడాకారులకు తమ అకాడమీలలో శిక్షణ ఇవ్వడానికి ప్రో కబడ్డీ, ముంబై ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్, చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైసర్స్ మొదలైన క్రీడా మేనేజ్‌మెంట్‌లు మరియు ఇతర సెంట్రల్ ఫెడరేషన్‌లు మరియు స్టేట్ అసోసియేషన్‌లతో ప్రభుత్వం సమన్వయం చేసుకుంటోంది.

## ఆడుదాం ఆంధ్ర ప్రాధమిక నియమ నిబంధనలు

1. ఆడుదాం ఆంధ్ర పోటీలలో అన్ని మ్యాచ్లు క్రీడల యొక్క నియమ, నిబంధనల ప్రకారం నిర్వహించబడతాయి. నియమ, నిబంధనలు నియోజక వర్గ స్థాయి నుండి మాత్రమె వర్తించబడతాయి.
2. అన్ని మ్యాచ్లు అంపైర్ పర్యవేక్షణలో నిర్వహించబడతాయి. అంపైర్ నిర్ణయాలు అంతిమంగా ఉంటాయి మరియు అంపైర్ల నిర్ణయాలపై ఎలాంటి నిరసనలు తెలుపకుడదు.
3. ఆడబోయే క్రీడాకారులు తమ జట్లతో మ్యాచ్‌కు 1 గంట ముందే గ్రౌండ్ లో రిపోర్ట్ చేయాలి.
4. వివాదాలు/పరిస్థితులు తలెత్తితే పై నిబంధనలే కాకుండా సమాఖ్య నియమాలు వర్తిస్తాయి, ఆర్గనైజింగ్ కమిటీ నిర్ణయమే అంతిమం.